# డిసెంబర్ 7న ముఖ్యమంత్రి పర్యటన

## : హెలిప్యాడ్, సభా స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో డిసెంబర్ 7వ తేదీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. ఆ రోజు జగనన్న విద్యా దీవెన కార్యక్రమం కింద అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో ముఖ్యమంత్రి నగదు జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా హెలిప్యాడ్, సభా వేదిక ప్రాంగణాలను ఏర్పాటు చేయుటకు కేంద్రీయ విద్యాలయ పరిసర ప్రదేశం, ఒమేగా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రదేశం, ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామం, కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామాల్లో అనువైన స్థలాలను ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తదితరులు పరిశీలించారు. హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక, పోలీస్ బందోబస్తు, ప్రోటోకాల్ పరంగా తీసుకోవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు,ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, కల్లూరు తహసిల్దార్ రమేష్ బాబు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కర్నూలు । నంద్యాల
వార్త
25 నవంబరు , 2023 శనివారం పేజీలు 4

# అసత్యారోపణలు చేయడం.. బీసీకి తగదు

- పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడుతున్న నీవా మహిళల గురించి మాట్లాడేది
- తనను విమర్శించేస్థాయి నీది కాదు
: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, నవంబర్24, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అసత్యారోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి తగదని హితవు పలికారు.సామాజిక సాధికార బస్సు యాత్రలో బనగానపల్లె నియోజకవర్గంలో రూ.1700కోట్లతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని నేను మాట్లాడితే దాన్ని వక్రీకరించి రూ.3వేల కోట్లతో అభివృద్ధి చేశానని మాట్లాడడం అసత్యారోపణలు చేయడం నీకు సమంజసంకాదన్నారు.రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పిన నీ మాటను నీవు స్వీకరిస్తావా అని చెప్పారు.2019 ఎన్నికల్లో తనను బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి శాసనసభ్యునిగా ఎన్నిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు కృషిచేస్తానని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మందికి వైసీపీ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడ్డ విషయాన్ని మరచిపోయి మహిళలను అవమానపరిచావని ప్రెస్‌మీట్ పెట్టడం నీ సంస్కారానికి వదిలేస్తానని చెప్పారు.సామాజిక సాధికార బస్సు యాత్రకు అశేష జనవాహిని తరలిరావడం చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బీసీ జనార్ధన్‌రెడ్డిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.నియోజకవర్గంలో ఏదన్నా ఉంటే తనతో పోటీకి రావాలి కాని పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడడం సమంజసంకాదని చెప్పారు.2024 ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గ ప్రజలే నీకు రాజకీయ సన్యాయం చేయడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు.

# జన నీరాజనంలో వైసిపి సామాజిక.. బస్సు యాత్ర..!

- శ్రీశైలం నియోజకవర్గంలో పది వేల మందితో భారీ సభ
- కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రులు
- రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి తోనే .. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు న్యాయం
- డాక్టర్ వై.ఎస్.ఆర్.స్మృతి వనం నుంచి బస్సు యాత్ర




2లో



ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోమాన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వై.యస్.ఆర్.సి.పి.ప్రభుత్వం బడుగు బహీన వర్గాలకు చేసిన మేలును మరో సారి ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అణగారిన వర్గాలలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్దితో పాటు చట్ట సభలతో పాటు స్తానిక సంస్థల్లో కల్పించిన అవకాశాలను ప్రతి నియోజకవర్గానికి వెళ్ళి వివరిస్తూన్నారు. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులు కట్టబెట్టి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కలిపించింధి. చేసిన మంచిన వివరించేందుకు ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మండ పరిధిలోని వై.యస్.ఆర్.స్మృతి వనంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆత్మకూరు, ప్రభాతవార్త:

# సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి

- తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసం



**నంద్యాల క్రైం, నవంబరు 24, ప్రభాతవార్తః** బిట్‌కాయిన్స్‌తో జరిగే సైబర్ నేరగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యాపారులు, రియల్‌ఎస్టేట్, ఐటి ప్రొఫెషనల్స్ టార్గెట్‌చేస్తు వాట్సాప్ గ్రూపులకు లింకులు పంపి క్రిప్టో కరేన్సీ పేరిటి ఇన్వివేస్టు చేయించి చివరికి వాటిని కాజేసే సైబర్ నేరగాళ్లు ఉన్నారని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామంటూ ప్రజలను ఆకర్షించి కోట్లలో దోచుకుంటున్నారని తెలిపారు. వర్చువల్ అకౌంట్స్‌తో మాయచేస్తు రూ.లక్షల్లో నకిలీ సైట్‌లో ఇన్వివేస్తు చేయిస్తుం మోసం చేస్తున్నారని తెలిపారు. స్కామ్‌లకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫోన్‌కు వచ్చే ఎలాంటి కాయిన్స్ కరెన్సీ లింక్ ఓపెన్ చేయవద్దు, ముఖ్యంగా టెలిగ్రామ్ ఫేస్‌బుక్‌లో డబ్బులు ఇన్విస్టుచేసేదానికి లింక్‌వస్తే క్లిక్ చేయరాదన్నారు. అలా చేస్తే సున్నితమైన మీ డేటా వారి చేతుల్లోకి వెళ్లిపోతుందని తెలిపారు. ఏవరైనా ఈవిధంగా మోసపోయినట్లయితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని, లేదా సైబర్ హెల్ప్‌నం.1930 కాల్‌చేయండి 9154987034కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# సమయానికి తెరుచుకోని.. సచివాలయం..!

## పట్టించుకోని మండల అధికారులు

- సమయపాలన పాటించుకుండా విధులకు డుమ్మ కొడుతున్న ఉద్యోగులు
- పలుమార్లు మందలించినా మారని సచివాలయ సిబ్బంది తీరు



**చాగలమర్రి,నవంబర్24,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు సచివాలయాలు శుక్రవారం ఉదయం 10.30గంటలవుతున్నా సచివాలయానికి తాళం వేసి సచివాలయ ఉద్యోగులు హాజరుకాకుండా విధులకు డుమ్మ కొట్టారు.గతంలో కూడా ఇదే తీరు ఉండడంతో మండల అధికారులకు గ్రామ ప్రజలు విన్నవించినా మండల అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో సచివాలయ ఉద్యోగులకు షరా మామూలైంది.విధులకు నిర్లక్ష్యంగా హాజరుకావడం,ప్రజలకు పారదర్శకంగా జవాబు ఇవ్వకపోవడం పట్ల గ్రామస్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.సచివాలయంలో జరగాల్సిన పనులు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మండల కే ంద్రానికి రావాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని శాఖల సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా వారి ఇష్టానుసారంగా వచ్చి పోతుండడం షరా మాములైంది.ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు సక్రమమైన సేవలు అందేలా చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పాలకులారా.. నన్ను పట్టించుకోరా..!

- శిథిలమైన గ్రంధాలయం ఆవేదన..

**నందికొట్కూరు,నవంబర్ 24, ప్రభాతవార్త:** పాలకులారా ఎంతో మంది ఇక్కడికి వచ్చి పుస్తకాలు చదివి మేధావులుగా, పాలకులుగా, ఉద్యోగస్తులుగా తయారు అయ్యారని అయితే నేను శిథిలమై ఏళ్ళుగడుస్తున్న పట్టించుకోరా అంటున్న శిథిలమైన గ్రంధాయ ఆవేదన. పట్టణ నడిబొడ్డున గతంలో పట్టణాభివృద్ధిలో భాగంగా దాతలు గ్రంధాలయ నిర్మాణానికి భూమి ఇవ్వడంతో స్వాతంత్రం రాక ముందు గ్రంధాలయం నిర్మాణం చేశారు. దీంతో అక్కడ నిత్యం పాఠకులతో కిటకిటాడేది. గత కొంత కాలంగా గ్రంధాలయ భవనం శిథిలావస్తకు చేరుకోవడంతో ఎక్కడ కూలు తుందోనని భయపడి అధికారులు చాలిచాలని అద్దె భవనంలోకి మార్చారు. దీంతో కొంత మంది గ్రంధాలయం కొరకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించారు. దీనిపై అధికారులు కోర్టును ఆశ్రయించగా వారికి అనుకూలంగా వచ్చిందని తెలిసింది. శిథిలమైన గ్రంధాలయాన్ని పునర్‌నిర్మాణం చేసేందుకు ఎవరు ముందుకు రాకపోడంతో అక్కడ కంపచెట్లు పెరిగి గోడలు కూలిపోయాయి. ఇటీవలే ఓ పోలీసు అధికారి గ్రంధాలయాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చి పనులు చేపట్టగా రాజకీయ గ్రహణం చుట్టుకోవడంతో ఆయన నాకెందుకులే అని వదిలిపెట్టాడు. గ్రంధాలయంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న జిల్లా గ్రంధాలయాల చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం లేక పోయిందని పాఠకులు వాపోతున్నారు. పట్టణ జనాభా దాదాపు 50లకు చేరుకుంది. పాఠశాలలు, కళాశాలలు పెరిగి పోయాయి. యువత పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలలు గ్రంధాలయం నుండి తీసుకునే పరిస్థితి లేదు. శిథిలమైన గ్రంధాలయం వైపు పాలకులు కన్నెత్తి కూడ చూడడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు కోట్ల రూపాయలు పెట్టి స్థలాలు కొంటున్నారని, గ్రంధాలయానికి స్థలం ఉన్న పాలకులు చొరవ చేపడంలేని గ్రంధాలయ పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన శాసనసభ్యులు తోగూరు ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిలు స్పంధించి పెరిగిన జనాభాకు అనుగుణంగా శిథిలమైన గ్రంధాలయ స్థానంలో నూతన భవనం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని గ్రంధాలయ అభిమానులు, పాఠకులు విజ్ఞప్తి చేశారు.

# టూటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఇంతియాజ్

**కర్నూలుకలెక్టరేట్,నవంబర్24, ప్రభాతవార్త:** కర్నూలు ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు టూటౌన్ సీఐగా ఇంతియాజ్ బాషాను నియమించడం జరిగింది.శుక్రవారం ఉదయం ఇంతియాజ్ బాషా కర్నూలు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసినటువంటి సీఐ శ్రీనివాసులను ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. ఇంతియాజ్ బాషా కర్నూలు జిల్లా అవినీతి నిరోధకశాఖలో గత మూడు సంవత్సరాలుగా ఎస్ఐగా మరియు పదోన్నతి పొంది సీఐగా పనిచేయడం జరిగింది.అవినీతిని నిర్మూలించడం లోను నిజాయితీగా ఉండడం ఇంతియాజ్ బాషా వ్యక్తిత్వమని డిపార్ట్‌మెంట్‌వారు పేర్కొంటున్నారు.



# స్వచ్ఛమైన పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం

**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాల్లో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారంలు, ఎస్ఎస్ఆర్-2024 సమయంలో స్వీకరించిన ఫారంలను అనోమలిస్ పెండింగ్ ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు తదితర అంశాలపై రాష్ట్ర



ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటి నుంచి ఇప్పటి వరకు ఫారం 6,7,8 ధరఖాస్తులు 6,803 పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6 ధరఖాస్తులు 1590, ఫారం-7 ధరఖాస్తులు 4296, ఫారం-8 ధరఖాస్తులు 917 ధరఖాస్తులను నాణ్యతతో త్వరితగతిన పరిస్కరించేందుకు నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారులు, తహాశీల్దార్‌లకు తగు అదేశాలు జారీచేశామన్నారు. ఎన్నికల కమిషన అదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్‌కు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనరుకు నివేదించారు. అంతకు ముందు విడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ ఓటరు జాబితాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జండర్ రేషియో జంక్ క్యారెక్టర్స్, 10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెడింగ్‌లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితా సవరించాలన్నారు. ఒకేవ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపుకు గట్టిచర్యలు తీసుకోవాలన్నారు. ఈవిడియోకాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పుకోసం స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యం

- సిఐ రమేష్ బాబు, ఎంపిడిఓ మహబూబ్‌ఖాన్

**ఆళ్లగడ్డ, నవంబరు 24, ప్రభాతవార్తః** సమాజంలో మార్పు కోసం స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్యమని ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్‌బాబు, ఎంపిడిఓ మహబూబ్‌ఖాన్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ సమావేశపు హాల్‌లో అంతర్జాతీయ స్త్రీ హింసా నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆర్‌డిటి సంస్థ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయి మాట్లాడుతూ సమాజంలో చాల మంది స్త్రీలు హింసకు గురవుతున్నారని వీటికి కారణం పురుషులు మత్తుపదార్థాలు, మత్తుపానీయాలు సేవించడం, చెడు వ్యవసనాలకు బానిసలు కావడమే అన్నారు. మత్తుపానీయాలు సేవించి స్త్రీలను హింసించడం జరుగుతుం దన్నారు. మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబ జీవితాలను కట్టుకొని తమపిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ప్రాముఖ్యం అన్నారు. సమాజంలో మార్పుకోసం స్త్రీ పాత్ర ఎంతో ఉందని అలాంటి స్త్రీని ప్రతిఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాజంలో అట్టడుగుస్థాయిలో ఉన్నవారిని ఉన్నతస్థాయికి తీసుకువెళ్లడానికి ఆర్డీటి సంస్థ ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. అనంతరం పట్టణ ఎస్ఐ వెంకటరెడ్డి, గాజులపల్లె మన్నెకుమారి, సుబ్బారావు, అనంతపురం టెక్నికల్ డైరెక్టరు విజయభాస్కర్‌రెడ్డిలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీటీ టీమ్ లీడర్ వేమయ్య, డా.ప్రసాద్, రాయుడు, మోతిలాల్, వెంకప్ప, స్టాప్ నర్సు అంజమ్మ, వివిధ ప్రాంతాల నుండి 8 గూడెంలకు చెందిన అడవిప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఎల్‌సి కెనాల్ కింద పంటలు సాగు చేస్తున్న రైతులను ఆదుకోండి..!

- ఆలూరు తాలుక తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ



**ఆలూరు,నవంబరు 24,ప్రభాతవార్త** ఎల్ఎల్‌సి కెనాల్ కింద పంటలు సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలని ఆలూరు తాలుక తెదేపా ఇంచార్జ కోట్ల సుజాతమ్మ టిబి డ్యాం బోర్డు సెక్రటరీ రామకృష్ణారెడ్డి,ఎస్ఈ శ్రీకాంత్‌రెడ్డిలను కోరారు. శుక్రవారం రైతులతో కలిసి హోస్పేటలోని తుంగభద్ర డ్యాంకు చేరుకుని బోర్డు అధికారులకు రైతుల సమస్యలు తెలిపి ఎల్ఎల్‌సి కెనాల్‌కు జనవరి వరకు నీటిని అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్యాంలో నీటిమట్టం 17టిఎంసిలకు చేరుకుందని ఏపికి రావాల్సిన నీటివాటాను పూర్తిగా అందించాలన్నారు. డ్యాంలో నీరు అడుగంటితే వేసవిలో కర్నూలు జిల్లాలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని బోర్డు అధికారులు నిల్వ ఉన్న నీటితో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాల కోసం పూర్తిస్థాయిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు,రిజర్వాయర్లు నింపాలని కోరారు. గత ఏడాది ఇదే సమయానికి 95టిఎంసిలు నీరు నిల్వ ఉంటే మే నెలకు వచ్చేసరికి 2టిఎంసిలకు చేరుకుని నీటి ఎద్దడి ఏర్పడిందని కానీ ఈ ఏడాది నిల్వ ఉన్న నీటితో వచ్చే వేసవికి సాగు,తాగునీరు ఎలా అందిస్తారన్నారు. ఈ ఏడాది నవంబరు చివరి వరకు సాగునీరు అందిస్తే ఆయకట్టు రైతులు పూర్తిగా నష్టపోతారని కావున జనవరి వరకు పంటలకు నీరందించాలని వారు కోరగా బోర్డు అధికారులు కోట్ల సుజాతమ్మ,రైతుల విన్నపం మేరకు డిసెంబరు 20వరకు సాగునీరు అందిస్తామని సెక్రటరీ రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఏపికి రావాల్సిన నీటివాటాను పూర్తిగా అందించాలని వారు కోరారు. అనంతరం రైతులు, తెదేపా నాయకులతో కలిసి డ్యాంలో నీటిమట్టాన్ని కోట్ల సుజాతమ్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రైతుసంఘం నాయకులు వెంకటేష్ రెడ్డి, రఘురెడ్డి, పాల్‌రెడ్డి, వీరేశప్ప, వీరసేనరెడ్డి, ఎల్లప్ప, నిట్రవట్టి, గూళ్యం, బాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో స్పోర్ట్స్ డే వేడుకలు ముగింపు

**కర్నూలు అర్బన్, నవంబరు 24, ప్రభాతవార్త:** కర్నూలు మెడికల్ కళాశాలలో స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ స్పర్థ-23 ముగింపు వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి సుధాకర్ అధ్యక్షత వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈవేడుల్లో భాగంగా పి సుధాకర్ మాట్లాడుతూ వైద్యరంగంతో పాటు స్పోర్ట్స్‌లోను కల్చర్ విభాగాల్లో అన్ని రంగాల్లో రాణించాలని ఉత్తేజ పరిచారు. అలాగే క్రికెట్, ఫుట్‌బాల్, బాల్‌బా య్డ్మింటన్ బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ కల్చరల్ అన్ని విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ పాల్గొని గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా వారిలో స్ఫూర్తి నింపారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఆర్ఈహెచ్ సూపరిం టెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్స్ హరిచరణ్, డా.చిట్టి నరసమ్మ,డా.రేణుఖ, లక్ష్మీబాయి కల్చరల్ కమిటీ చైర్మన్, డా.విద్యాసాగర్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ అన్ని విభాగాల హెచ్ఓడిలు, వైద్యులు, వైద్యసిబ్బంది, మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన 2.0 విధానాన్ని రద్దుచేయాలి

**ఆళ్లగడ్డ, నవంబరు 24, ప్రభాతవార్త:** రిజిస్ట్రేషన్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 విధానాన్ని వెంటనే రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ దస్తావేజులేఖరుల వృత్తి పరిరక్షణ సమితి జాయింట్ సెక్రెటరీ ఫైలా సతీష్, గోగినేని సుబ్బు , వై పార్థసారథి, ఎస్ దీక్షితులు, కె తేజలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సబ్ రిజిస్ట్రర్ కారా ్యలయం ఎదురుగా ఆళ్లగడ్డ దస్తావేజులేఖరులు నిర్వహిస్తున్న పెన్‌డౌన్ కార్య క్రమానికి వారు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రైమ్2.0 విధానాన్ని రద్దుచేయాలని కోరారు. కె బాబు, షాబుద్దీన్, మహబూబ్ బాషా, సుబ్బయ్య, నాగేంద్ర, గిరిబాబు, రాజేంద్రప్రసాద్, సంజీవరాయుడు, మోహన్, ముస్తాక్, ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

**హొళగుంద,నవంబరు 24,ప్రభాతవార్త :** డిసెంబరు 5వ తేదీన బెల్లిగుండ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణం నందు ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాదాసి కురువ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు మోహన్ ప్రసాద్,మాదాసి కురువ మండల అధ్యక్షులు కాళికా ప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ మనిషి జీవితం యంత్రినంక మారిన నేపథ్యంలో కాస్త ఉపశమనం లభించడం కష్టమైందని కార్తీకమాసంలో పచ్చనితోటలో చల్లని ఉపశమనం కోసం వచ్చే నెల డిసెంబరు 5న బెల్లిగుండ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గంలోని వెనుకబడిన వర్గాలవారందరు కలిసికట్టుగా కుటుంబ సమేతంగా రావాలని కోరారు. సర్పంచ్ సుధా,ఎస్‌కె గిరి, గాదిలింగ,మరిమల్ల,రంగస్వామి,హనుమంతరెడ్డి,మహేష్‌రాజా,నాయకులు పాల్గొన్నారు.

# 26న కార్తీక వనభోజనాన్ని జయప్రదం చేయండి

**- కాపు, తెలగ, బలిజ సంఘం సెక్రటరీ మల్లికార్జున**

**ఆదోనిలీగల్, నవంబర్24, ప్రభాతవార్త;** కాపు, తెలగ, బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన ఆదివారం ఆదోనిలోని ఆస్పరి రోడ్డులో కొలువైన శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.రంగస్వామి, చందం మల్లికార్జునలు తెలిపారు. శుక్రవారం స్థానిక భీమాస్ లాడ్జిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, కాపు జిల్లా అధ్యక్షులు నరసారెడ్డి, ప్రధాన కార్యదర్శి బసవరాజారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. వివిధ పూజా కార్యక్రమాల అనంతరం కార్తీకవనభోజన మహోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కావునా కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని శ్రీలక్ష్మి నరసింంస్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు గోపాలకృష్ణ, లీగల్ అడ్వైజర్ నాగేంద్రప్ప, రమేష్‌బాబు, శ్రీనివాసులు, సూరి, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తేదేపాతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**- టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు**

**బనగానపల్లెరూరల్,నవంబర్24,ప్రభాతవార్త:** తేదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బనగానపల్లె పట్టణ టీడీపీ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు అన్నారు.ఇందులో భాగంగానే శుక్రవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 16వ వార్డు పరిధిలో గల రాంభూపాల్‌నగర్,అవుకుమెట్ట బిల్డింగ్‌లల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమాన్ని దూదేకుల ఖాసీంబాబు అధ్యక్షతన నిర్వహించారు.అలాగే ఆయన ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రకటించిన ఆరు పథకాలతో కూడిన మిని మేనిఫెస్టో బుక్‌లెట్‌ను ప్రజలకు అందజేసి వాటి ప్రయోజనాలను వివరించారు.ఈ కార్య క్రమంలో భాగంగా దూదేకుల ఖాసీంబాబు మాట్లాడుతూ ఈ వైకాపా పాలనలో రా ష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు.మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం తేదేపాతోనే సాధ్యమవుతుందన్నారు.రాష్ట్ర ప్రజల క్షేమం కోసం తేదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ఒక మిని మేనిఫెస్టోను విడుదల చేశారని ఈ మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాల ద్వారా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిందుతాయన్నారు.ఈ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షలు లబ్ధి పొందడంతోపాటు ప్రతి కుటుంబానికి ఏటా మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే మహిళలు ప్రయాణించేందుకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.కావునా రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అదే విధంగా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# జన నీరాజనంలో వైసిపి సామాజిక బస్సు యాత్ర

**(మొదటి పేజీ తరువాయి ) :** దాదాపు 5కి.లో మీటర్ల మేరకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు వై.యస్.ఆర్.స్మృతి వనంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రాష్ట్ర మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం స్మృతి వనంలో ముస్లీం మైనార్టీ ఎస్టీ ఎస్సీ బీసి సామాజిక వర్గం సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎథిక్ కమిటీ చైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, యువనాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటి సి.యం.నంద్యాల జిల్లా ఇన్‌చార్జి అంజాద్‌బాష, రాష్ట్ర మున్సిపల్ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ మాజీ ఎం.పి,బుట్టారేణుక, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, కరూ ్నలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నారాయణస్వామి సమావేశంలో ముస్లీం ఎస్టీ,ఎస్సీ,బీసి సంఘం నాయకులు మంత్రులకు తమతమ సమస్యలను విన్నవించుకున్నారు. రాష్ట్ర మంత్రుల సమావేశంలో మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళి ఎందుకు సి.యం.కావాలో అందుకు మనం చేయవలసిన కృషిని వారికి వివరించారు. సి.యం.జగన్ మోహన్‌రెడ్డి ఒక ప్రత్యేక లక్ష్యంతో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. సాయంత్రం అయిదు గంటలకు ఆత్మకూరు పట్టణంలో గౌడు సెంటర్‌లో బస్సు యాత్ర సభను ప్రారంభించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అన్ని రంగాలలో పెద్దపీత వేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాలకు అండగా నిలవడంతో వైసిపి సామాజిక బస్సు యాత్రకు జననీరాజనం పట్టారు. బస్సు యాత్ర 10 వేల మందితో విజయవంతం అయిందన్నారు. బస్సు యాత్ర ముందుబాగంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి కార్యకర్తలు పెద్దఎత్తున సంభరాలు చేశారు.సభా వేదికకు రావడానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. నియోజకవర్గంలో అయిదు మండలాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు మహిళలు తరలిరావడంతో సభ విజయవంతం కావడంతో రాష్ట్ర మంత్రులు హార్షం వ్యక్తం చేశారు.వైసిపి నాయకులు ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డా.మారూఫ్‌యాసియా, మండల యం.పి.పి. నల్లకాలువ తిరుపాలమ్మ, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి మహిళా నాయకురాలు దర్గమ్మకు అరుదైన గౌరవం

**: రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక అభినందనలు**

**: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే నాయకుడు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి**

**ఆత్మకూరు నవంబర్ 24 ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని వైసిపి సీనియర్ మహిళా నాయకురాలు మెక్మో పట్టణ మాజీ అధ్యక్షురాలు దర్గమ్మ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని గౌడు సెంటర్లో నిర్వహించిన బస్సు యాత్ర కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ కు ఎమ్మెల్సీ పీతల సుజాత కు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో దుర్గమ్మ జ్ఞాపికను అందజేశారు వేల మంది జనాల మధ్యలో దళితులకు పెద్దపీట వేసి స్టేజ్ పై మహిళలకు అరుదైన గౌరవం అందించిన ఘనత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి యువ నాయకులు కార్తీక్ రెడ్డి నియోజకవర్గ నాయకులు భువనేశ్వర్ రెడ్డికి ఆ ఘనత దక్కిందని వివరించారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట చేశారని తెలియజేశారు రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం 0 వడ్డీలు మరియు వైయస్సార్ ఆసరా జగనన్న చేయూత పలు సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళలకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించారని వివరించారు నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ వైసీపీ అని తెలియజేశారు రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని దుర్గమ్మ సభా ప్రాంగణంలో రాష్ట్ర మంత్రుల ముందర తేల్చి చెప్పారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళలు సారమ్మ రవణమ్మ మేరమ్మ పరిమళ గ్రామైక్యసంఘాల లీడర్ సమ్మక్క మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

**ఆదోని రూరల్,నవంబరు 24,ప్రభాతవార్త :** రైతులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు,రైతుసంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజులు మండిపడ్డారు. మండలంలోని అలసందగుత్తి గ్రామానికి చెందిన లడ్డా సోమేష్ అనే రైతు గురువారం తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాఠకులకు విధితమే. శుక్రవారం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని మార్చురిలో ఉంచగా సిపిఐ, రైతు సంఘం,జనసేన పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుస కరువు కాటకాలతో రైతులు పెట్టిన పెట్టుబడులకు దిగుబడులు రాని పక్షంలో సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లడం,అప్పుల భారమై ఏ కష్టం చేసినా తీర్చలేమని మనస్తాపంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించి రైతులను ఆదుకోకుండ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా పాలన కొనసాగిస్తున్నాయన్నారు. వ్యసాయ రంగానికి పెద్దపీఠ వేస్తామని చెప్పడం బూటకపు చర్య తప్ప మరొకటిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతిచెందిన సోమేష్ భార్య,ఇద్దరు పిల్లలను,కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. రైతులకు అప్పులు ఉండడం సహజమేనని కానీ ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారమనుకోవడం సరైన నిర్ణయంకాదన్నారు. మృతుడి కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా,బ్యాంకులలో తీసుకున్న రుణాలు రద్దు చేస్తూ తోటి రైతులతో తీసుకున్న అప్పులను ప్రభుత్వమే చెల్లించి తండ్రి లేని ఇద్దరు పిల్లల చదువుపై ప్రభుత్వమే భాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన మండల అధ్యక్షులు తాహెర్‌వలి,మండల నాయకుడు పులిరాజు మరికొందరి నాయకులతో కలిసి భౌతికకాయాన్ని సందర్శించి మృతుడి భార్య,పిల్లలను,కుటుంబ సభ్యులను పరామర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే ప్రభుత్వ పాలన వైఫల్యమే కారణమన్నారు. ఎవరు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని మీ కుటుంబానికి అండగా నిలుస్తామని ధైర్యంగా ఉండాలని చెప్పారు. రైతు కుటుంబాన్ని ఆదుకునేందుకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డనగేరి గ్రామ శాఖ కార్యదర్శి నాగరాజు,సిపిఐ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రబీలో అరుతడి పంటలు మాత్రమే సాగు చేయండి-జేడిఎ మోహన్‌రావు

**నంద్యాల,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి :** వర్షాబావ పరిస్థితుల దృశ్య రైతులు రబీలో అరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అదికారిమోహన్‌రావు సూచించారు. శుక్రవారము తన కార్యాలయంలో ప్రభాతవార్తప్రతినిధితో అయన మాట్లాడుతూ ప్రస్తుతము వర్షాబావ పరస్థితలు ఉన్నాయని చెప్పారు. అలాగే ముందుగా కురిసిన వర్షాలకు రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు కూడా తక్కువగా ఉన్నాయని ఇలాంటి తరుణంలో రైతులు రబీలో అరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని చెపా ్రరు. సాగు చేసిన పిదప పంటలు ఎండుతున్నాయంటు గగ్గోలు పెట్టిన నీరు వదలడానికి ప్రాజెక్టుల్లో నీరు నిలవ్వ లేదన్నారు. కావున జిల్లాలోని రైతులు రబీలో మొక్కజొన్న, కొర్ర, మిరుము, ఉలువలు, కుసుమలు, ప్రొద్దుతిరుగుడు లాంటి నీరు తక్కువ వినియోగము అయ్యే పంటలను సాగు చేయాలన్నారు. అలాగే ఇప్పటి వరకు సాగు చేసిన పంటలను బెట్టుపరిస్థితుల నుండి కాపాడుకోవడానికి10గ్రాములపొటాసియంనైట్రిటు మరియు 20గ్రాములయూరియా లీటరు నీటిలో కలిపి పదిరోజుల వ్యవదిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. కంది పంట రక్షణకంది పంట బెట్టుకు గురైనపుడు డిఎపి 10గ్రామలులేదా యూరియా 10గ్రాముల లేదా 19.19.19 (10గ్రాములు లీటర్లు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయడము వలన కొంత మేర ఉపశయనము ఉంటుందని చెప్పారు. కంది పంటను కాయతొలుచు పురుగు అవించే అవకాశము ఉన్నందున వే నూనె 5మిమీలీటర్ల నీటిలో కలుపుకుని పిచికారి చేసుకకోవలన్నారు.వేరుశనగ పంటఈ బెట్టు పరిస్థితులను వేరుశనగ తుట్టుకోవటానికి 50గ్రాములపొడి సున్నముఒక లీరునీటిలో కలిపి అకులపై పిచికారి చేయవలెను దీని వలన అకుల నుంచినీటి శాతము తగ్గించుకోవచ్చు.అంతేకాకుండా 20గ్రాముల యేరియా ఒక లీంటరు నీటిలో కలిపిఎకరానికి స్ప్రే చేయడము వల్ల బెట్ట పరిస్థితుల నుంచి పంటను కాపాడుకోవచ్చు అన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**దేవనకొండ,నవంబరు 24,ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్ కోరారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ గౌరీదేవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కరువై,విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. దేవనకొండ చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కళాశాలలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే దుస్థితి కొనసాగుతుందని ప్రత్యేకంగా ఒక వాటర్ ట్యాంక్‌ని ఏర్పాటు చేసి బయటి నుంచి వాటర్ ట్యాంకర్ ద్వారా ట్యాంకును నింపి విద్యార్థులకు నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. అలాగే కళాశాలలో మరుగుదొడ్లు లేక ఆరుబయటకి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఓ గౌరీదేవి స్పందించి తక్షణమే జూ. కళాశాలలో తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులకు కూడా సమాచారాన్ని చేరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, మండల కార్యదర్శి భాస్కర్,మండల నాయకులు సురేంద్ర,దస్తగిరి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి పల్లె ప్రగతి పథంలో ఉంది

**నందికొట్కూరు,నవంబర్ 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న పాలనలో ప్రతిపల్లె ప్రగతి పథంలో దూసుకుపోతుందని వైకాపామండల అధ్యక్షుడు బిజినవేముల సర్పంచ్ జి.రవియాదవ్ తెలిపారు. శుక్రవారం మండ పరిధిలోని నాగటూరు గ్రామంలో రవియాదవ్, సర్పంచ్ చెవుల సుజాత, యం.పి.పి.మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏ సంక్షేమ పథకం చేపట్టిన మహిళలకు పెద్దపీఠ వేస్తున్నారని అలాంటి వ్యక్తికి అక్క చెల్లెమ్మల దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని వారు కోరారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సమస్యలు పరిష్కారించుకునేందుకు సచివాలయ, వాలెంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు మీ ముంగిటకే తెచ్చారని, అర్హతే ప్రమాణికంగా పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం హర్షణీయమని, రానున్న ఎన్నికల్లో అందరు కష్టపడి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని వారు పిలుపు నిచ్చారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షురాలు పబ్బతి జ్యోతమ్మ, జెసిఎస్ మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మికాంత్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ రాహత్, జడ్పీటిసి కలిమున్నిసాబేగం, యం.పి.టి.సి.లు సురేష్, నాగేశ్వరరావు, వైకాపా నాయకులు పబ్బతి రవి, గృహసారధులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి క్షేత్రంలో ఈనెల 26న అఖండ కార్తీక పౌర్ణమి సేవ

**- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆకాశ మహా దీపోత్సవం**

**- యాగంటి దేవస్థానం ఆధ్వర్యంలో లక్షదీపోత్సవ కార్యక్రమం**



**బనగానపల్లెరూరల్,నవంబర్24,ప్రభాతవార్త:** కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు నిత్యం వెలిగే ఆకాశ దీపం,భక్తులు వెలిగించే లక్షదీపోత్సవం వెలుగులతోపాటు ఎర్రమల కొండల్లోని ఎగువన ఉన్నా పశ్చిమ పర్వత సానువుల్లో ఆకాశ మహా దీపోత్సవం వెలుగుతూ ఆలరారనుంది.ఇదిలా ఉండగా దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ క్షేత్రంలో ఆ పరమశివుడు లింగాకారంలో కాకుండా పార్వతిసమేతంగా విగ్రహ రూపాన స్వయంభుగా వెలసి భక్తులకు దర్శనమిస్తుండడం విశేషం.సాధారణ రోజుల్లోనే కాకుండా ప్రతి ఏటా మాఘమాసంలో, కార్తీకమాసంలో,మహాశివరాత్రి పండుగ పర్వదినాల్లో పెద్దఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి తరలివచ్చి శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లను దర్శించుకుంటారు.అదే విధంగా కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తమ కాలజ్ఞానంలో కలియుగాంతాన యాగంటి బసవయ్య అంతకంతుకు పెరిగి రంకే వేస్తాడని ప్రవచించిన నంది విగ్రహం ఇక్కడ ప్రత్యేకం.అలాగే నిత్యం జాలువారే నీటి బుగ్గ ప్రవాహంతో ఏర్పడిన చిన్నకోనేరు,పెద్దకోనేరు భక్తులకు కనివిందు చేస్తుంటాయి.దీనితో రెండు తెలుగు రా ష్ట్రాల నుంచే కాకుండా కర్నాటక,మహారాష్ట్ర,తమిళనాడు వంటి సుదూర ప్రాంతాల నుంచి శివానుగ్రహంతోపాటు సహజసిద్ధమైన ప్రకృతి రమణీయత వీక్షించేందుకు పెద్దఎత్తున భక్తులు వస్తుండడంతో ఈ క్షేత్రంలో నిత్యం సందడి వాతావరణం నెలకొంటుంది.అయితే ఇంతటి ప్రాశస్త్యం ఉన్న యాగంటి క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందేలా శ్రీ ఉమామహేశ్వరస్వామి ప్రియ భక్తుడు,క్షేత్రం అభివృద్ధికి అహర్నిశలు తపించే పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజున అఖండ జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేశారు.యాగంటి పర్వతసానువుల్లో ఒక గిరి పై అరుణాచలంలో పౌర్ణమి రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో అలాంటి ఏర్పాట్లు గత ఏడాది చేశారు.ప్రధానంగా అఖండ జ్యోతిని వెలిగించేందుకు వెయ్యి కేజీల ఆవునెయ్యిని,150 నుంచి 180 మీటర్ల దీపపు ఒత్తి వెలిగేలా శాశ్వత స్థూపం నిర్మించారు.దీంతో గత ఏడాదే మొట్టమొదటిసారిగా అఖండ జ్యోతి వెలుగులు ఈ క్షేత్ర నలుదిశలా ప్రసరించాయి.ఈ ఏడాది కూడా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన సంస్థ,దాతల సహకారంతో ఆదివారం కార్తీకపౌర్ణమి రోజున సాయంకాలం 5.30గంటలకు మహాదీపోత్సవ జ్యోతి వెలిగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.అదే విధంగా ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఆధ్వర్యంలో లక్షదీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర వ్రహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తెలిపారు.అదే విధంగా వారు మాట్లాడుతూ భక్తులు ఈ కార్తీక ఆకాశ మహా దీపోత్సవం,లక్షదీపోత్సవం కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.అలాగే ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు దీపోత్సవం అనంతరం ప్రసాదవితరణ కూడా చేయడం జరుగుతుందన్నారు.

# ఉచిత యునాని వైద్యశిబిరానికి విశేష స్పందన

**చాగలమర్రి,నవంబర్24,ప్రభాతవార్త:** చాగలమర్రిలోని శివాలయం వీధిలో 7వ అంగన్‌వాడీ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఆయుష్ కార్యక్రమం కింద శుక్రవారం నిర్వహించిన ఉచిత యునాని వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్యశిబిరాన్ని మండల అధ్యక్షులు వీరభద్రుడు,చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్‌లు ప్రారంభించారు.యునాని వైద్యులు హసన్ వైద్యపరీక్షలు నిర్వహించి యునాని మందుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అక్కడికి వచ్చిన రోగులకు మండల అధ్యక్షులు,ఉపసర్పంచ్ మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శిరువెళ్ల మండల అధ్యక్షులు వసీం,తోడేల్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,కొత్తపల్లె అబ్దుల్లా,వార్డుసభ్యులు ముల్లా బురానుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని జగనన్న

**చాగలమర్రి,నవంబర్24,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన మాటను తప్పకుండా ప్రజారంజక పాలన అందిస్తున్నారని జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు కొనియాడారు.శుక్రవారం మండలంలోని మల్లివేముల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించి వైసీపీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల వివరాల జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఎవరికి ఏమి అవసరమో వాటన్నింటిని నవరత్నాల ద్వారా అందించారన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల రైతులు,అక్కాచెల్లెమ్మలను,అవ్వాతాతలను పత్రిఒక క్కరిని ఆదుకున్నారన్నారు.అందుకే ముఖ్యమంత్రి జగనన్న వారి గుండెల్లో స్థానం పొందారు కాబట్టే మరొకసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.గత టీడీపీ ఐదేళ్ల పాలనలో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేశారా అని ప్రశ్నించారు.కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ నాయకులు ప్రజల మధ్యకు వస్తూ సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని వారు ఎద్దేవా చేశారు.ప్రజలకు ఎవరు మేలు చేశారో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా,సర్పంచ్‌లు ఈదుల సరోజమ్మ,ఈదుల దస్తగిరిరెడ్డి,గోవిందయ్య,వైసీపీ నాయకులు దస్తగిరిరెడ్డి,స్వామిరెడ్డి,ఉపసర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, మల్లారెడ్డి,బాబుల్‌రెడ్డి,సుదర్శన్‌రెడ్డి,గ్రామ సచివాలయసిబ్బంది,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు, మండలప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకొట్టాల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

**నంద్యాల విద్య, నవంబరు 24, ప్రభాతవార్త:** సామాజిక విప్లవకారుడు, ప్రపంచ మేధావి, భారత రత్న, బడుగు బలహీనవర్గాల దిక్సూచీ ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో డిసెంబరు 16న ఏర్పాటు చేస్తున్నట్లు మాల మహానాడు గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి బెల్లం రాజ్‌కుమార్‌లు శుక్రవారం తెలిపారు. అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టకు జాతీయ మాలమహానాడు అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర మ్న్ మారుమూడి విక్టర్‌ప్రసాద్‌లు ప్రారంభిస్తారని తెలిపారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిలా ్ప రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎస్సీ అధికారులు, దళిత బహుజన ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# వై.యస్.ఆర్.షాది తోఫా చెక్కుల పంపిణి

**నందికొట్కూరు,నవంబర్ 24,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వై.యస్.ఆర్.కళ్యాణ మస్తు, వై,యస్.ఆర్. షాది తోపా కింద మంజూరు అయిన చెక్కులను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పంపిణి చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వివిధ వార్డులలో మంజూరు అయిన 12 మందికి రూ.11.50 లక్షలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడం ఆయన సాధ్యమవుతుందన్నారు. ఈఈ కార్యక్రమంలో కమీషనర్ పి.కిషోర్,కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్24,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకు మార్చనలు జరిపించబడా ్డయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

**దేవనకొండ,నవంబరు 24,ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించడం జరిగిందని జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా,జేసీఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని అలారుదిన్నె గ్రామంలో ఏపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి,నారాయణరెడ్డి,సర్పంచ్ పెద్ద మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో సచివాలయ పరిధిలో రూ.17కోట్ల24లక్షలు సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెలమకూరు రామచంద్ర,కరివేముల వీరేష్,ఉప సర్పంచ్ విరుపాక్షి,పంచాయతీ కార్యదర్శి సోమశేఖర్,నాయకులు విరుపాక్షి,మద్దిలేటి,వీరేష్,గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి పథకాలకు మారుపేరు జగన్‌మోహన్‌రెడ్డి

**:- మంత్రి జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్**

**హొళగుంద,నవంబరు 24,ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి పథకాలకు మారుపేరు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో వై నీడ్స్ ఏపి జగన్ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ సిఎం జగన్‌కు అభివృద్ధి,సంక్షేమ రెండు కళ్లు అన్నారు. నాలుగున్నరేళ్లలో సంక్షేమం,అభివృద్ధి పథకాల ద్వారా సిఎం జగన్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలిపారన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా గజ్జహళ్లి గ్రామానికి రూ.28,12,15,749లు లబ్ది చేకూరిందని కళ్లకు కట్టినట్లు వెల్లడించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్‌ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించుకుని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అంతకుముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోతులింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా, సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,గజ్జహళ్లి సర్పంచ్ తనయుడు గిరిమల్ల,ఇమామ్ హుస్సేన్,వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీఎత్తున పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన సచివాలయ మండల కన్వినర్ హనుమంతు

**తుగ్గలి,నవంబరు 24,ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని తుగ్గలి మండల సచివాలయ కన్వినర్ హనుమంతు,టైలర్ వెంకటేశ్వరరెడ్డి,లంకాయపల్లె హనుమంతరెడ్డిలు తాడేపల్లిలోని తన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన పార్టీ కార్యక్రమాలపై పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పార్టీ విజయానికి పాటుపడాలన్నారు.

# వైసిపి యువ నాయకుడి తండ్రిని పరామర్శించిన బిసి

**కోవెలకుంట్ల,నవంబరు 24,ప్రభాతవార్త :** బనగానపల్లె వైసిపి యువ నాయకుడు పేరా శ్రీదరురెడ్డి తండి పేరా వెంటకసుబ్బారెడ్డిని మాజీ యంయల ఎ బిసి పరామర్శించారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన వైసిపి యువ నాయకుడు డాక్టరు పేరా శ్రీదరరెడ్డి తండ్రి పేరా వెంకటసుబ్బారెడ్డి కొతం కాలంగ అనారోగ్యములో బాదపడుతు ప్రవేటు అసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోవడము జరిగింది. విషయం తెలుసుకున్నా మాజీ యంయల్ఎ బిసి శుక్రవారము రాత్రి పేరాశ్రీదరరెడ్డి ఇంటికి వెల్లి అయన తండ్రిని పరామర్శించారు.డాక్టరు పేరా శ్రీదరరెడ్డి వైసిపిలో క్రియాశీలకంగా పని చేస్తున్న నాయకుడు ఈయన ఇంటికి బిసి స్వయంగా వెల్లి అయన తండ్రి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడముతో పట్టణంలో చర్చనీయాంశముగా మారింది. డాక్టరు పేరా త్వరలలో సైకిల్ ఎక్కబోతున్నాడనే వార్తలు పట్టణంలో గుప్పుమంటున్నాయి.

# టీడీపీ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

**చాగలమర్రి,నవంబర్24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పై ప్రజలు విసిగిపోయి తిరిగి టీడీపీ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అలంసాగారి అనిఫ్,బషీర్‌లు తెలిపారు.చాగలమర్రి పట్టణంలోని 214బూత్‌లో గల 5వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని వారు శుక్రవారం నిర్వహించారు.అనంతరం ఇంటింటికి తిరగి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును సీఎంగా చూడాలంటే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాబు ప్రకటించిన పథకాలు ప్రజలకు నేరుగా అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గఫార్,మహబూబ్ ఉసేన్,పందుగాల్ల మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే షాపు లైసెన్సురద్దు



**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి :** బడి ఉండి విద్యాబుద్ధులు నేర్చుకోవాల ఇ్సన వయస్సుల్లో పిల్లలను పనిలో చేర్చుకుని అక్షరాలు దిదా ్ల్సిన చేతులతో షెడ్డులో స్రూడ్రవ్‌పట్టిస్తే అలాంటి షాపుల లైసెన్సు రద్దు చేస్తామని సహాయ కార్మిక శాఖ కమీషనరు బసిరున్నీసా బేగం హెచ్చరించారు. ఈ నెల 20వ తేది నుండి డిశంబరు 10వ తేది వరకు జిల్లా కలెక్టరు అదేశాల మేరకు బాలకార్మికులు, మరియు కౌమర కార్మికులు కోసవ పాన్ ఇండియా రెస్క్యూఅండ్ రిహాఈబిలిటేషన్ ప్రచార కార్యక్రమము నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా సహాయ కార్మికశాఖ కమీషనరు బసిరున్నీసా బేగం అద్వర్యంలో నంద్యాల, నంది కోట్కూరు గ్రామాల్లో వారు పర్యటించారు. ఈసందర్బముగా నంద్యాల అర్టిసి బస్టాండు ప్రాంతములో ఉన్న మెకానిక్ షెడ్ల యందు పని చేస్తు బాల కార్మికులను గుర్తించి వారిని చైతన్య పరచి వారికి బడికి పంపే కార్యక్రమము చేశారు. ఈసందర్బముగా సహాయ కమీషను మాట్లాడుతూ చిన్న పిల్లలను పని పెట్టుకుంటే అషాపుల లైసన్సు లనురద్దు చేయిస్తా మని చెప్పారు. ఈకార్యక్రమమలో విద్యాదతమ్మ, యండి సమీర, బిమురళీకృష్ణ, అలేస్కోరఘురామిరెడ్డి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు మాండ్ర సమక్షంలో టిడిపిలో చేరిక



**నందికొట్కూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:** పటణంలోని పలువురు సిద్దార్థరెడ్డి వర్గీయులు పలువురు వైసిపిని వీడి ఎస్‌యండి జమీల్, జాకీర్, శాలు, రసూలు ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంటు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, యువతకు ఉపాధి దొరకాలంటే నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అవుతుందని భావించి స్వచ్చంధంగా టిడిపి చేరుతున్నామన్నారు. మాండ్ర శివానందరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో అందరు కలిసిక ట్టుగా పార్టీ గెలుపు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షకీల్‌అహ్మద్, జావీద్, రఫీ, సాధిక్ పాల్గొన్నారు.

## కనుల పండుగగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట



**మిడుతూరు, నవంబర్24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో శుక్రవారం కన్నుల పండుగగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ముందుగా వేద మంత్రోచ్చరణల నడుమ భాజాభజంత్రీలతో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేయగా, శ్రీ వినాయక, శివుడు, లింగమయ్య, నందులు, నాగమయ్యల పంచామృత విశేష అభిషేక కార్యక్రమాలు జరుగగా, రేవతి నక్షత్రయుక్త ధనుష్యలగ్నంలో శుభ పుష్కరాంశమందు యంత్ర ప్రతిష్టాపణ, మూర్తి ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట, బింబకలాన్యాసం, కుష్మాండ చేదానం, కళ్ళాగ్ని జ్వాల దర్శనం మంగళహారతి బలిదానం మహాపూర్ణాహుతి అనంతరం కుంభాభిషేకం కలశోధక మార్జనం ఆశీర్వచనం జరుగగా, చివరకు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశ్రీ జూలకంటి మల్లికార్జునరావు, పురోహితులు బాలకృష్ణశర్మ, మిత్రబృందం చేతులమీదుగా భక్తిశ్రద్ధలతో జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు, మహిళా భక్తులు, దేవాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో 5 నెలల గర్భిణీ స్త్రీ ఆత్మహత్యాయత్నం



**కర్నూలు అర్బన్, నవంబరు 24, ప్రభా తవార్త:** కర్నూలు టౌన్ బుధవారపేటలో ఒక వివాహిత వెంకట రమని 33 సంవ త ్సరాలు కటుంబ కలహాలతో ఆత్మహ త్యాయత్నానికి పాల్ప డింది. స్థానికంగా నివాసం ఉంటున్న మణికంఠ ప్రైవేట్ ఉదో ్యగం చేసు్త జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి విజయవాడ ప్రాంతానికి చెందిన వెంకటరమణిని ఐదు సంవత ్సరాల కిందట ప్రేమవివాహం చేసుకున్నారు. వీరికి నాలుగు సంవత ్సరాల పాప కూడ ఉంది. అయితే గత కొన్నిరోజులుగా కుటుంబ సమస్యలతో గొడవలుపడుతూ ఉదయం భర్త బయటకు వెళ్లిన సమయంలో ఏవరులేరని గమనించిన వెంకటరమణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా బయట నుంచి వచ్చిన భర్త గమనించి తలుపులు బద్దలు కొట్టి ఫ్యాన్‌కు వేలాడుతున్న భార్యను దింపి హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చినట్లు భర్త మణికంఠ తెలిపారు. చికిత్స పొందుతున్న వెంకటరమణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## బాలకృష్ణ కండకావరంతో దుర్మార్గపు వ్యాఖ్యాలు

### - బాలకృష్ణ చెప్పేవన్ని శ్రీరంగనీతులు, చేసేవి పాడుపనులు - ఎమ్మెల్సీ పోతుల సునీత



**నంద్యాల క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:** హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కండకావరం, దుర్మార్గపు అలోచనలు, మహిళల పట్ల ప్రవర్తించిన తీరు, వ్యాఖ్యాలు సిగ్గుచేటని రాష్ట్ర వైసీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. శుక్రవారం నంద్యాల వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళల పట్ల సభ్యసమాజం తలదించుకునేలా ఉందని దృష్ట సంస్కృతి, దుర్మార్గపు ప్రవర్తన మార్చుకోకపోతే రానున్న రోజుల్లో టిడిపి పార్టీకి, బాలకృష్ణకు పుట్టగతులు లేకుండాపోతాయన్నారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన దేశంగా వెలసిల్లుతుందన్నారు. మహిళలకు మనదేశంలో గౌరవం ఇచ్చే సంస్కృతి ఉందని, మహిళలు ఎక్కడైతే పూజింపబడతారో, గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తు సామాజిక, రాజకీయ స్వాలంబన దిశగా అడుగులు వేస్తు 50 శాతంకు పైగా మహిళలకు పదవులు ఇచ్చారని తెలిపారు. అందుకు భిన్నంగా టిడిపి పార్టీ, చంద్రబాబునాయుడు, ఆ పార్టీలోని నాయకులు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నకాలంలో ఎమ్మార్వో వనజాక్షిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వేధింపులకు గురిచేసిన సంఘటన ప్రజలు మరిచిపోరన్నారు. విజయవాడ కేంద్రంలో కాల్‌మణి సెక్స్ రాకెట్‌లో మహిళలను వేధింపులకు గురిచేసి బజారుకీడ్చారన్నారు. టిడిపి పార్టీ దృష్టచరిత్ర ఉన్నపార్టీగా చరిత్రలో నిలిచపోయిందన్నారు. గతంలో టిడిపి పార్టీ నాయకుల జయ ప్రద, ఆర్‌కే రోజా, దివ్యవాణి తదితర మహిళా నాయకులను వేధించి అనేక ఇబ్బందులు పెట్టి కంతతడి పెట్టించారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. టిడిపి పాలకు తీరును ప్రజలు గమనించి 2019 ఎన్నికల్లో భారీమెజార్టీతో ఓడగొట్టారన్నారు. బాలకృష్ణ ఓ సినిమా అడియో ఫంక్షన్‌లో ఆయన ప్రవర్తించిన తీరు మహిళాలోకం తలదించుకునేలా ఉందన్నారు. మహిళలు కడుపైనానా చేయాలి....ముద్దు అన్నపెట్టాలి అన్న బాలకృష్ణతీరును వ్యతిరేకించారు. నీచ సంస్క ృతి ఉన్న బాలకృష్ణ జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే బలేవాడివి, బాస్ చిత్రాల్లో తమిళ హిరోహిన్ తీరు నీచాతినీచంగా ఉందని కూతురు వయసు ఉన్న హీరోహిన్‌ను 60 సంవత ్సరాల బాలకృష్ణ లైంగిక వేధింపులకు గురిచేసిన దుర్మార్గపు అలోచనకు మహిళలు తగిన బుద్దిచెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు ఓచరిత్ర సృష్టించిన రాజకీయ నాయకునిగా సినీహీంోగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో మహిళల శాపాలు టిడిపి పార్టీకి తగలడం ఖాయమన్నారు. చెప్పేవన్ని శ్రీరంగనీతులు, చేసేవి పాడుపనులని విమర్శించారు. ఈసమావేశంలో వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, నంద్యాల వైసీపీ మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాసంస్కరణలకు సిఎం శ్రీకారం

### - రాష్ట్రంలో సంక్షేమ ఫలాల గాలులు -ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక విద్యా సంస్కరణలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 10వ వార్డు ముల్లాన్‌పట్టిలో 181 రోజు కౌన్సిలర్ మజీద్ అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రతిగడపకు వెళ్లి తట్టి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత ్సరాల్లో అందించిన సంక్షేమ పథకాలు ఆయన వివరించారు. స్థానికుల నుంచి వచ్చిన సమస్యలు వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ కాల్వలు వాటిపై సంబంధిత అధికారులను త్వరగా పనులు చేయాలని అదేశాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏరా ష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు ఏపీలో జగనన్న ప్రభుత్వంలో అమలవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి ఓట్లకోసం రాజకీయం చేయడం లేదని పిల్లల బంగారు భవిష్యత్తుకు పరిపాలన అందిస్తున్నారన్నారు. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అమ్మఒడి , విద్యాకానుక, ప్రైవేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ బడులను నాడు నేడు ద్వారా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గోరుముద్ద వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు కేవలం విద్యార్థుల కోసమే ప్రవేశపెట్టారన్నారు. అర్హత ఉండి ఏ సంక్షేమ పథకమైనా అందకపోతే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చుస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు పాంషావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ వుశేన్, కౌన్సిలర్ కృష్ణమోహన్, కో-అప్సన్ సభ్యులు సలాముల్లా, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, సోమశేఖర్‌రెడ్డి, రహంతుల్లా పార్థుడు, గన్నీ కరీమ్, గోపాల్‌రెడ్డి, దండే సుధాకర్, వైసీపీ నాయకులు అమీర్‌బాష, మగ్బూల్, అన్వర్‌బాష, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైసిపి పార్టి 100తప్పులు ముగివాయి మీ ఓటుతో,,,బిసి



**జోలదోరాశి(కోవెలకుంట్ల)నవంబరు 24, ప్రభాతవార్త :** ఒక చాన్సు పేరుతో అదికారము చేపట్టిరాష్ట్ర ప్రజలను జీవితాలతో చెలగాటము అడుకుని వంద తప్పులు చేశారు మీ ఓటుతో వారి భరతము పట్టాలని ఓటర్లకు మాజీ యంయల్‌ఎ బిసి పిలుపు నిచ్చారు. బాబు షూర్టి భవిషత్తు గ్యారంటీ పేరుతో చేపట్టిన కార్యక్రమ నియోజక వర్గంలోని జోలదోరాశి గ్రామంలో శుక్రవారము సాయంత్రము5.3నిమిషాలకు నిర్వహించారు ఈసందర్బము అక్కడ అయన తెలుగు దేశం నాయకులు బ్రహ్మరథము పట్టారు అర్అండ్ బి రోడ్డు నుండి గ్రామంలోకి పూల వర్షము కురిపించారు,. అనంతరము అయన ఇంటింటికి తిరుగుతూ మీరు మీ విలువైన ఓటును చెక్ చేసుకోవాలని దానినీ వైసిపి పేటియం బ్యాచి రద్దు చేసిన అశ్వర్య పోవాల్సి న పని లేదన్నారు. మన కార్యకర్తల ఓట్లను రుద్దు చేయించి దొంగ ఓట్లను చేరుస్తారని చెప్పారు. అందుకు మీరు ముందే జాగ్రత్త పడాలన్నారు. వారు చేసిన 100తప్పులను మీరు చూశారని మీకు తెలియకుండనే మీ ఓటును దొంగిలించే స్థాయికి దిగజారుతున్నారని చెప్పారు. అలాగే మన చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయక పోయిన కూడా 52 రోజులు జైల్లో పెట్టారని చెప్పారు. ఇలాంటి శిశుపాళ్లు ఎంత మంది వచ్చిన అయనను ఏమి చేయలేరన్నారు. వారి తప్పులు మించి పోయాని చెప్పారు. మీకు, మీ పిల్లల భవిషత్తు బంగారు బావుట కావాలంటే మీరు శిశుపాళ్లలను ఓటు అనే అయుదముతో అంతము చేయాలన్నారు. అందులో బాగంగా గ్రామంలో ఓ మహిళ అన్నా నా కుమారిడిని అశీర్వదించాలని తన చంటి బిడ్డను బిసి చేతులకు అందించగా బాబు మీ బంగారు భవిషత్తు బాబుతోనే సాద్యమని దీవించారు. ఇలాంటి చిన్నారులందరికి బాబు వస్తే వారికి యుక్త వయస్సు వచ్చే సమయానికి రాష్ట్రంలో అన్ని హంగులు సమకూర్చడము బాబుకే సాద్యమని చెప్పారు. అందుకే మీ పిల్లల బంగారు భవిషత్తు కోసం బాబును బలపరచాలని కోరారు. అయన వస్తే మీకు అర్టిసి బస్సుల్లో ఉచిత పాస్, అలాగే ఇంటిలో ఉన్న ఇలాంటి చిన్నపిల్లలు ఎంత మంది ఉన్నా అందరి ఇ అమ్మకు వందనము పేరుతో రూ 15000అందిస్తారని చెప్పారు. అలాగే మీ ఇల్లలో చదుకు వైసిపి పాలనలో ఉద్యోగము రాక ఇంటి వద్ద ఉన్న వారందరికి నిరుద్యోగ బృతి కింద రూ 3000అందాసా్తరని చెప్పారు. రైతులకు పెట్టుబడి కింద ఏడాదికి రూ 20000ఇవ్వడము జరుగుతుందని చెప్పారు, 18 సంవత్సరారలు నిండి ప్రతి మహిళకు నెలకు రూ 1500అందించడము జరుగుతుందని చెప్పారు., ఇలా అయన వస్తే ఎలాంటి కోతలు లేకుండా అన్ని అందుతాయని మీరు చేయాల్సిందల్లా ఒక్కటే మీఓటుతో కొట్టాలని కోరారు.

## వైసిపిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి..!



**ఆదోని రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త :** వైసిపిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, కోపం ఉందని రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు గ్రామంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను, బాండ్‌లను అందించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రేపు చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి-సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మండల నాయకులు రామస్వామి, రంగన్న, బుద్దారెడ్డి, అరెకల్ రామకృష్ణ, నాగరాజు, రవీంద్రనాథ్‌సింగ్, వీరారెడ్డి, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి....

### - యువనేత జయమనోజ్‌రెడ్డి



**ఆదోనిటౌన్, నవంబర్24, ప్రభాతవార్త;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్య పడిందని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు దరి చేరుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు జయమనోజ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైస్ చైర్మన్ నరసింహులుకు చెందిన 8వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహులతో కలిసి జయమనోజ్‌రెడ్డి గడప గడపను సందర్శించారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. నాలుగున్నరేళ్లలో వైఎస్సార్సీపీ ప్రబుత్వం ప్రతి కుటుంబానికి చేసిన మేలు, వార్డుల అభివృద్ధిని వివరించారు. ప్రజా సంకల్పయాత్రలో జగనన్న ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నవరత్నాల పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి 99.5శాతం పరిష్కరించి ఉత్తమ పరిపాలనదక్షకుడిగా జగనన్న పేరు పొందాడన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, ఆరోగ్యశ్రీ, జగనన్న ఆసరా, జగనన్న చేయూత తదితర పథకాలను చేపట్టి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు మళ్లీ జగనన్నకేనని పేర్కొన్నారు. ఆదోని నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసిన ఘనత సీఎం జగనన్నకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక, వైస్ చైర్మన్ గౌస్, కౌన్సిలర్లు అశోక్, ఫయాజ్, సురేష్, రఘునాథ్‌రెడ్డి, బాలాజీ, నాయకులు యేసేబు, నాగరాజు, తాయన్న, బ్రహ్మయ్య, మహిళా విభాగం జిల్లా శ్రీలక్ష్మి, వలంటీర్లు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## 'ఏపిఒపై ఆగ్రహం వ్యక్తంచేసిన జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల'



**కొలిమిగుండ్ల, నవంబరు 24, ప్రభాతవార్త :** విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారంటూ ఉపాధి ఎపిఒ గంగన్నపై ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్ల ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నాగవేణి అధ్యతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి సమీక్షలో వివరాలు వెల్లడిస్తున్న ఎపిఒ గంగన్నపై జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో రహదారుల ఏర్పాటుపై ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జడ్పీచైర్మేన్ ఎపిఒను ప్రశ్నించారు. ఉపాధి పనులు కల్పించడంలోనూ, మీసీ గోకులం షెడ్లకు సంభంధించి బిల్లుల విషయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నావంటూ ఎపిఒపై ఆగ్రహించారు. విధుల పట్ల అలసత్వం ఎంతమాత్రం తగదని జడ్పీచైర్మేన్ హెచ్చరించారు. మరోవైపు తమ గ్రామానికి సంభంధించిన భూములను రామ్‌కో సిమెంటుకు అప్పగించరాదంటూ మీర్జాపురం గ్రామ సర్పంచ్ మహేశ్వరరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాయిక్రిష్ణ, తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రేడ్, పశువేధ్యాధికారిణి, పద్మావతి, హార్టికల్చర్ ధరణి, ఏఇ సుబ్రమణ్యం, అయా గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓ విద్యార్థి మేల్కో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుకో



**కర్నూలు న్యూసిటీ, నవంబరు 24, ప్రభాతవార్త:** ఓ విద్యార్థి మేల్కో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించుకో అని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య అధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడులు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు చేతులమీదుగా పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓ విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న విద్యావ్యతిరేక నిర్ణయాలపై విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రతి అంశాన్ని విద్యార్థుల్లో బలంగా తీసుకెళ్లాలని కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందిస్తాన అని మేనమామగా ఉంటానని, కంసా మామగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మండిపడ్డారు. వేల మంది విద్యార్థుల ప్రాణాలు కోల్పోవలసి వచ్చిందని తెలిపారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యావ్యవస్థను నిర్వీర్యం, ఉన్నత విద్యను దూరం చేశారని అంబేద్కర్ విదేశీ విద్య, బెస్టు అవెలబుల్ స్కూల్స్‌ను రద్దుచేశారని నాడు ప్రత్యేక హోదా తెస్తానని ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని, ఉదో ్యగ విప్లవం తెస్తామని నమ్మబలికి నేడు విద్యార్థులకు నిరుద్యోగులకు ఉరివేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో నగర టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు రాజాకుమార్, జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బొగ్గుల భాస్కర్, వై నాగేశ్వర్‌రావుయాదవ్, నరసింహులు, కె పరమేష్, సంజీవలక్ష్మి, భరత్, జేమ్స్, సత్రం రామకృష్ణుడు, విజయ్‌కుమార్, సురేంద్ర, కె పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ మాక్ డ్రిల్‌పై అనిస్థిషియా మరియు నర్సింగ్ సిబ్బందికి అవగాహన



**కర్నూలు అర్బన్, నవంబరు 24, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు విభాగాల లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్‌ల మరియు పిఎస్‌ఏ ప్లాంట్ల ద్వారా ఆక్సిజన్ యొక్క నిల్వలు, సప్లయి గురించి అనిస్థిషియా వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాక్ డ్రిల్ ద్వారా అవేర్‌నెస్ నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలోకి లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ల, పిఎస్‌ఏ ప్లాంట్ల ద్వారా పెషెంట్‌కు అవసరమైన ఆక్సిజన్ ప్యూరిటి ఇన్‌ఫుట్ మరియు అవుట్‌ఫుట్ డెలివరి, ఇతర విషయాలపై వారికి అవేర్‌నెస్ క్రియేట్ చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో పెషెంట్లకు ఆక్సిజన్ యొక్క సామార్థ్యం తెలుసుకునే విధంగా అనిస్థిషియా వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి అవగాహనతో పాటు ఎమర్జెన్సీ సమయంలో వారి సర్వీసులు ఉపయోగపడాలని తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటి సిఎస్‌ఆర్‌ఎంఒ డా.హేమనలిని, అనిస్థిషియా హెచ్‌ఒడి డా.విశాల, డా.కొండారెడ్డి, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాలనగంజన్, డా.కిరణ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జి-1 వెంకటతులశమ్మ, జి-2 నాగమణి, సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో భర్త ఉరివేసుకుని ఆత్మహత్య



**బనగానపల్లె, నవంబర్24, ప్రభాతవార్త:** భార్య కాపురానికి రాలేదన్న మనస్థాపంతో భర్త ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామానికి చెందిన గంగనబోయిన ఉదయ్‌కుమార్(30)కు ఏడు సంవత్సరాల క్రితం వివాహమైందన్నారు. ఇటీవల భార్యభర్తలు ఇద్దరు గొడవపడడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని పెద్ద మనుషులు పంచాయతీ చేసిన తరువాత ఆమె కాపురానికి వచ్చిందన్నారు. తిరిగి మృతుడి భార్య పుట్టింటికి వెళ్లి పోయిందని తిరిగి కాపురానికి రాలేదన్న మనస్థాపంతో ఉదయ్‌కుమార్ ఇంట్లో ఎవరులేని సమయంలో శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి తండ్రి గంగనబోయిన పెద్దమద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

## శ్రీశైల శ్రీ భ్రమరాంబికమల్లికార్జునస్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు



**బనగానపల్లె, నవంబర్24, ప్రభాతవార్త:** కార్తీకమాసం సందర్భంగా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామి అమ్మవార్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గోశాలలో గోమాతను సందర్శించి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులను ఆలయ అర్చకులు శాలువ, పూలమాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీలారెడ్డి, లియాఖత్, దేవుడు, రామయ్య, గోపాల్, భూపాల్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఇండ్రస్టీయల్ పార్క్‌కు భూములను గుర్తించండి

### - 27 పరిశ్రమల యూనిట్లకు రూ.1.36 కోట్ల సబ్సిడీ మంజూరు



**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో ఇండస్ట్రీయల్ పార్క్‌కు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ జిల్లా పరిశ్రమల అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరు ఛాంబర్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రొత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజరు శ్రీనివాసయాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు రవీంధ్ర, ఏపీ ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రామలింగారెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజరు సోమశేఖర్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజా మహేంద్రనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, జిల్లా పంచాయితీ అధికారి మంజులవాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కూడ మాస్టర్ ప్లాన్‌లో ఇండస్ట్రీయల్ పార్కుకు అవసరమైన భూములను గుర్తించడంతో పాటు ఉపాధి అవకాశాలు సృష్టించే సేవా రంగ పరిశ్రమలు ప్రొత్సహించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 27 సేవా రంగ యూనిట్ల పరిశ్రమలకు రూ.1.36 కోట్లు సబ్సిడీ మంజూరు చేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి ప్రాధాన్యత ఇస్తు తిరస్కరణకు గురయిన పరిశ్రమల యూనిట్‌లను ప్రొత్సహించడంతో పాటు నూతన పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేయాలని కలెక్టరు అదేశించారు. బేతంచెర్ల, ఆళ్లగడ్డ క్లస్టర్‌లలో పారిశ్రామిక రంగానికి సంబంధించి పరిశ్రమల అభివృద్ధికి అటంకంగా ఉన్న అవరోధాలను అధిగమించేందుకు కృషిచేయాలని సూచించారు. అలాగే జగదుర్తి టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించి ముడిసరుకులు లభ్యమయ్యే ప్రదేశాలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు కృషిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ పిఎంఈజిపి స్టాండ్ అఫ్ ఇండియా, వైయస్ఆర్ జగన్ అన్న బడుగు వికాసం పథకాల అమలులో బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ యొక్క అభివృద్ధిలో భాగంగా మరింత ప్రొత్సాహకాన్ని అందించాలని కలెక్టరును కోరారు.

## పార్టీతో ఎలాంటి విభేదాలు లేవు - చల్లా విఘ్నేశ్వరరెడ్డి



**అవుకు, నవంబర్24, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీతో చల్లా కుటుంబానికి ఎలాంటి విభేదాలు లేవని ఆ పార్టీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడి స్పష్టం చేశారు. పట్టణంలోని చల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో చల్లా విఘ్నేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదిన జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు చల్లా కుటుంబానికి ఆహ్వానంలేదని పార్టీకి చల్లా కుటుంబానికి విభేదాలు ఉన్నాయని వస్తున్నటువంటి వార్తల్లో ఎలాంటి వాస్తవంలేదని ఆయన తెలియజేశారు. పార్టీ అధిష్టానంతో మరియు పార్టీ పెద్దలతో ముందే మాట్లాడినట్లు చల్లా కుటుంబంలోని చల్లా రఘునాథరెడ్డి కుమార్తె వివాహం ఉన్నందున సామాజిక సాధికార బస్సుయాత్రకు హాజరుకాలేదని ఆయన తెలియజేశారు. పార్టీతోకాని, కాటసాని కుటుంబంతోకాని చల్లా కుటుంబానికి ఎలాంటి విభేదాలులేవని చల్లా కుటుంబం పార్టీకి రుణపడి ఉంటుందని ఆయన తెలియజేశారు.